



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 28 అక్టోబర్ 2025


## పన్నులు పేదోళ్లకేనా...?

# పెద్దోళ్లకు మాత్రం లేవా ,,?

**వెంచర్లు, పరిశ్రమలు పన్నుల జోలికే రావడం లేదా?**

**మల్లేపల్లి పరిశ్రమకు 22 లక్షల బకాయి**

**మూడు సార్లు నోటీసులు ఇచ్చినా చెల్లింపు లేదు**

**మల్కాపూర్ పంచాయతీకి 45 లక్షల పన్ను రావాలి**

**కొండాపూర్ మేజర్ న్యూస్**



అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలు % వ్యాపారాలు మాత్రం జోరుగా పేదవారిపై నిబంధన లు పెద్దవారికి అధికారాల కవచం..! అనుమతులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి, పన్నులు వసూలు చేసి అభివృద్ధికి వినియోగించాలి కొండాపూర్ మండల పరిధిలో పన్నుల వ్యవహారం ప్రజల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. పేదవాడు చిన్న ఇల్లు కట్టుకోవాలంటే అనుమతులు, లేఅవుట్లు, పన్నులు అంటూ పంచాయతీ తలుపులు తట్టి తిరగాల్సి వస్తుంది. కానీ పెద్దవారు మాత్రం అనుమతులు లేకుండా భవంతులు, వెంచర్లు, పరిశ్రమలు కట్టేసి వ్యాపారాలు సాగిస్తున్నారు.మల్లేపల్లి గ్రామ శివారులోని ఓ పెద్ద పరిశ్రమ గత ఏడాది నుండి 22 లక్షల పన్ను

మిగతా 2 లో..

## పారదర్శకంగా మద్యం దుకాణాలకు లక్కీ డ్రా నిర్వహణ

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

**జిల్లాలో 101 షాపుల కేటాయింపుకు 4,432 దరఖాస్తులు**

**కలెక్టర్ ప్రావీణ్య**



నూతన ఎక్సైజ్ పాలసీ నిబంధనలను అనుసరిస్తూ సంగారెడ్డి జిల్లాలోని మద్యం దుకాణాల కేటాయింపును పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ సోమవారం సంగారెడ్డి పట్టణంలోని జె.ఎస్.ఆర్. గార్డెన్‌లో లాటరీ పద్ధతిలో లక్కీ డ్రా నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ %-% జిల్లాలోని 101 మద్యం షాపుల కేటాయింపుకు గాను మొత్తం 4,432 దరఖాస్తులు అందాయి.100 మద్యం షాపులకు సంబంధించి ఒక్కో షాపు వారీగా దరఖాస్తుదారులను ఆహ్వానించి, వారి సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. 100 షాపుల కేటాయింపు పూర్తయింది. ఈ కార్యక్రమం మొత్తం ఫోటో, వీడియో చిత్రీకరణతో సజావుగా జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. షాపు నంబర్%-%24 కు సంబంధించి తక్కువ దరఖాస్తులు అందిన నేపథ్యంలో, ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు

మిగతా 7 లో..

## లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల...

# కేటాయింపు

**కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ.**

**పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు.**

**ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా కొనసాగిన లక్కీడ్రా.**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం మెదక్ బోధన్ రోడ్ లోని వెంకటేశ్వర



మిగతా 2 లో..

## రైతులకు గిట్టుబాటు కల్పించాలి

**దళారుల ప్రమేయం ఉంటే కఠిన చర్యలు**

**ఎంపీ రఘు నందన్ రావు**

**కొండపాక మేజర్ న్యూస్.....**

కంద్ర ప్రభుత్వం ప్రకటించిన పత్తి ధర రైతులకు అందేలా అధికారులు సహకరించాలని దళారుల ప్రమేయం ఉంటే కఠిన చర్యలు తప్పవని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అన్నారు సోమవారం మండల పరిధిలోని స్వాతి పత్తి మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి తో కలిసిప్రారంభించి వారు మాట్లాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు కల్పించిన గిట్టుబాటు ధరలు కచ్చితంగా రైతులకు



మిగతా 7 లో..

# పన్నులు పేదోళ్లకేనా..? పెద్దోళ్లకు మాత్రం లేవా ,,?

(మొదటి పేజీ తరువాయి..)

బకాయిగా ఉంది. అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చినా, చెల్లింపుల జాడ లేదు. ఇదే దృశ్యం మల్కాపూర్ పంచాయతీ పరిధిలోనూ కనిపిస్తోంది. అక్కడ 45 లక్షల పన్ను గ్రామ శివార్లలో అనుమతులు లేకుండా నిర్మించిన కమర్షియల్ బిల్డింగులు, వెంచర్లు అటు ప్రభుత్వ నిబంధనలకు, ఇటు పంచాయతీ చట్టాలకు సవాలు విసురుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో ఇవి పుంజుకుంటున్నాయి. పేదవాడు ఇల్లు కట్టుకుంటే వెంటనే నోటీసులు, ఫైన్‌లు, సీజ్‌లు. కానీ పెద్దవారు కోట్ల రూపాయల నిర్మాణాలు చేసినా ఎవరూ అడగరేంటి అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "నిబంధనలు పేదవారికేనా..? పెద్దవారికి లేవా..?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, అనుమతులు లేని నిర్మాణాలను గుర్తించి, తగిన పన్నులు విధించి వసూలు చేయాలని ప్రజల డిమాండ్. పన్నులు సక్రమంగా రాబడితే ప్రజాధనం వృధా కాకుండా గ్రామాభివృద్ధికి ఉపయోగపడుతుందని స్థానికులు చెబుతున్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అడ్మిషన్ కౌన్సిలింగ్....

**చేర్యాల/మేజర్ న్యూస్....**

చేర్యాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిన అడ్మిషన్ సీట్లకు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ జరిమా అగర్వాల్, జోనల్ అధికారి ప్రత్యూష పాల్గొని సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసి అడ్మిషన్ చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 800 పేజీలకు విద్యార్థులు అడ్మిషన్ దరఖాస్తు చేసుకొని అడ్మిషన్ పొందినట్లు తెలిపారు. దీంతో అడ్మిషన్ పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి పోలోజి నరసింహ చారి, పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు



గార్డెన్ లో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 49 మద్యం షాపులకు గాను మొత్తం 1420 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ రాహుల్ రాజ్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వెంకటేశ్వర గార్డెన్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ మహేందర్, డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా లాటరీ ప్రక్రియ కొనసాగించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మీడియాతో మాట్లాడుతూమెదక్ జిల్లాలో మొత్తం 49 మద్యం షాపులు ఉన్నాయని మెదక్ వెంకటేశ్వర గార్డెన్లో అత్యంత పారదర్శకంగా ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ ద్వారా లక్కీ డ్రా తీయడం జరిగిందన్నారు. ఇందులోరిజర్వేషన్ ప్రాతిపదికలో భాగంగా గాను ఎస్టి -01, ఎస్సీ-06 , గౌడ కులానికి సంబంధించి-09 మొత్తం 16 షాపులు కేటాయించామన్నారు, మిగతా 33 షాపులు అన్ రిజర్వ్ కింద కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో 18 షాపులకు మహిళలు లాటరీ గెలుచుకోగా, 31 షాపులకు పురుషులు దక్కించుకోవడం జరిగిందన్నారు. మద్యం టెండర్లు దక్కించుకున్న వారు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# గోరక్షణపై వ్యాసరచనలో రాష్ట్రస్థాయి విజయం

**సాధించిన పొగరుపల్లి విద్యార్థి యూసుఫ్ బాబా**

**గోసంరక్షణలో సేంద్రియ వ్యవసాయ ప్రాధాన్యం ప్రతిబింబించిన వ్యాసం**

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్వించదగ్గ ఘనత**



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని తొగర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి యూసుఫ్ బాబా (9వ తరగతి), రాష్ట్రస్థాయిలో జరిగిన "గోరక్షణ" అంశంపై వ్యాసరచన పోటీలో తృతీయ బహుమతిను సాధించి విశేష కీర్తి తెచ్చుకున్నాడు. విద్యార్థి తన వ్యాసంలో గోసంరక్షణ ప్రాముఖ్యత, సేంద్రియ వ్యవసాయానికి ఆవు ఉత్పత్తుల ఉపయోగం, పేడ, మూత విసర్జన ద్వారా ఉత్పత్తయ్యే గోబర్ గ్యాస్ వినియోగం, పాలు పెరుగుల ఆరోగ్య ప్రాధాన్యం వంటి అంశాలను స్పష్టంగా వివరించి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నాడు.

**"గోరక్షణ పాడిపంటల అభివృద్ధికి మూలాధారం"**

యూసుఫ్ తన వ్యాసంలో పేర్కొన్న ముఖ్యాంశాలు: "గోసంరక్షణ గోల కాదు, గౌరవం. ఆవు పేడతో సేంద్రియ ఎరువులు తయారు చేయవచ్చు. ఆవు మూతతో గోబర్ గ్యాస్ ఉత్పత్తి చేయడం ద్వారా ఇళ్లలో దీపాలంకరణ సులభం అవుతుంది. ఆవు పాలతో మానవ ఆరోగ్యానికి అమృతం లాంటిదే."అని వ్రాసి తన ఆలోచనా సామర్థ్యాన్ని చాటుకున్నారూ పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలువిద్యార్థి రాష్ట్రస్థాయి బహుమతి సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్, ఉపాధ్యాయులు కిష్టయ్య సార్, డి. శ్రీనివాస సార్, జ్యోతి టీచర్, నీలవేణి టీచర్, నరేందర్, ఎన్. శ్రీనివాస్, వెంకటేశం, మంజుల, రాములు, వేణుగోపాల్ తదితరులు అభినందించారు. విద్యార్థి తల్లిదండ్రులను, యూసుఫ్ బాబాను సత్కరించి ప్రోత్సాహకరించారు.

# ఛట్ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**



ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతి ఏటా నిర్వహించుకునే ఛట్ పూజ పురస్కరించుకొని సోమవారం సాయంత్రం బొల్లారం మున్సిపల్ లో ఏర్పాటు చేసిన ఛట్ పూజా కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర భారతీయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మినీ ఇండియా గా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అందరికీ సమప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో నివసించే ప్రతి ఒక్కరూ స్థానికులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు వి. చంద్రారెడ్డి, వి. హనుమంత్ రెడ్డి, నిహారిక వరప్రసాద్ రెడ్డి, సతీష్, సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, గోపాలమ్మ, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, సిఐ ఎం. రవీందర్ రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు దీనానాథ్, లకన్ , పోలీస్ సిబ్బంది, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు

**రైతులే విత్తన తయారీదారులుగా మారాలి**

**తొగర్ పల్లి శివారులో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవం**

**"పాత పద్ధతులు కొత్త ఫలితాలు"**

**టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



కొండాపూర్ మండలంలోని తొగర్ పల్లి గ్రామ శివారులో వ్యవసాయ శాఖ, జిల్లా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనాలపై క్షేత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. రైతులకు స్వయంగా విత్తన తయారీ విధానం నేర్పి, వరి విత్తనాన్ని రైతులే తయారు చేసుకునే దిశగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. జూన్ మూడవ తేదీ నుండి ప్రతి గ్రామానికి ముగ్గురు రైతుల చొప్పున విశ్వవిద్యాలయం ద్వారా నాణ్యమైన విత్తనాల సరఫరా చేయడం జరిగిందని శాస్త్రవేత్తలు తెలిపారుఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, విత్తనాలు తయారు చేసే విధానం, వరి సాగులో పాటించాల్సిన యజమాన్యం పద్ధతులు, శ్రద్ధ వహించాల్సిన అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. రైతులు పాత పద్ధతిలో విత్తనాలు నిల్వ చేసుకోవాలి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టి.జి.ఐ. ఐ సి. చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ "రైతులు పాత పద్ధతుల్లో నాణ్యమైన విత్తనాలను నిల్వ చేసుకుంటే అధిక దిగుబడులు సాధ్యమవుతాయి.

వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు పాటించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు," అని సూచించారు.

పలువురు అధికారులు, రైతులు పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో ఏం. బలరాం, ప్రొఫెసర్ నగేష్, విస్తరణ అధికారి సంచారకులు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు శివప్రసాద్, డీ.ఏ.ఓ, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, పవన్ కుమార్, మండల వ్యవసాయ అధికారులు, గణేష్ పంచాయతీ కార్యదర్శి నరసమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ మాజీ సర్పంచ్ నర్సింలు ప్రభాకర్ వెంకటేశం గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ సునీల్ అనిల్ హాజరయ్యారు. విభిన్న గ్రామాల రైతులు ఉత్సాహంగా పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసిన పశు వైద్యాధికారికాలు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస**

పశువైద్యాధికారులు జిల్లా రాయికోడ్ మండలంలోని కుస్నూర్ గ్రామంలో సోమవారం నాడు పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా పశు వైద్యాధికారి పిజిఎస్ పాండ్యన్ నేతృత్వంలో సిబ్బంది 210 పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పశువైద్యాధికారి పిజిఎస్ పాండ్యన్, సిబ్బంది దేవిదాస్,ఏంఎ ఘని,పశువుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి

## రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్



**రామాయంపేట మేజర్ న్యూస్**

అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బండారి ప్రశాంత్ మాట్లాడుతూ రామాయంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు కళాశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు విద్యను కొనసాగించలేకపోతున్నారని అన్నారు దాదాపు 150 మంది విద్యార్థులు ఉంటే దానిలో 50 మంది మహిళ విద్యార్థులు ఉన్నారు ఆ 50 మంది విద్యార్థులు కూడా ఒకటే వాష్రూమ్ని వాడడం జరుగుతుందని అన్నారు విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేక సెకండియర్ మరియు థర్డ్ ఇయర్ చదివి విద్యార్థులు బయట కూర్చునే పరిస్థితి రామంపేట డిగ్రీ కళాశాలలో ఏర్పడిందని అన్నారు విద్యార్థులు తాగడానికి వాటర్ లేక ఇబ్బందులు పడుతున్నారు అలాగే అటెండర్లు లేక అటెండర్లు చేయాల్సిన పని కూడా కళాశాలలో ఉన్నటువంటి లెక్చరర్స్ మరియు విద్యార్థులు చేసుకోవాల్సిన దుస్థితి రామయంపేట్ లో ఏర్పడిందని అన్నారు వెంటనే స్థానిక ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు అలాగే విద్యాధికారులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పైన దృష్టి సారించి వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నటువంటి సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు పరిష్కారం అయ్యేంతవరకు ఏబీవీపీ ఏబీవీపీ ఉద్యమాల్ని ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అర్జున్ ఆదర్శ్ కళాశాల అధ్యక్షులు దీక్షిత్ కార్యకర్తలు శివ కిరణ్ భరత్ నవదీప్ భరత్ సింగ్ నవదీప్ ప్రశాంత్ రోహిత్ సన్నీ సమీర్ తదితరులు పాల్గొన్నారు

# గొర్రెల మంద పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్15 గొర్రెలు మృతి:

**కొల్చారం సూర్యా మేజర్ న్యూస్**







మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో గల హైవే 765డీ పైఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి రోడ్డుపై ఉన్న గొర్రెల మంద పైకి దూసుకెల్లడంతో 15 గొర్రెలు మృత్యువాత పడ్డ సంఘటన మెదక్ జిల్లా కొల్చారం – మెదక్ ప్రధాన రహదారి765డీ సోమవారం జరిగిన సంఘటన నర్సాపూర్ నుంచి మెదక్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వేగంగా రావడంతో కొల్చారంలో గల లో లోతు వాగు సమీపంలో రోడ్డుపై వెళ్తున్న గొర్రెల మందపైకి దూసుకెళ్లడంతో పెద్ద ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో దాదాపు 15 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, మరికొన్ని తీవ్రంగా గాయాల పాలు అయిన సంఘటన.ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ వాహనాన్ని ఆపి దిగిపోగా సంఘటనా స్థలంలో కొంతసేపు ఆందోళన నెలకొంది. రోడ్డు మధ్యలో గొర్రెలు మృతి చెంది మరికొన్ని గాయాల పాలు కావడంతో ట్రాఫిక్ పూర్తిగా స్థంభించింది. ప్రయాణికులు, స్థానికులు సంఘటన చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారం అందుకున్న కొల్చారం పోలీసులు తక్షణమే ఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను అదుపులోకి తీసుకొని మృతి చెందిన గొర్రెల యజమాని దృశ్యం చూసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాడు కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహిద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# నంగునూరు ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన మహబూబ్ అలీ

**మేజర్ న్యూస్,నంగునూరు:-**



నంగునూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎం.డీ. మహబూబ్ అలీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇంచార్జి ఎంపీడీఓగా విధులు నిర్వహించిన వేణుగోపాల్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖకు బదిలీ అయ్యారు. సిద్దిపేట రూరల్ మండలంలో వివిధ హోదాల్లో పని చేసిన ఎం.డి.మహబూబ్ అలీని నంగునూరుకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆయన నూతన బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా కృషి చేస్తానని, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ అహ్మద్ అలీ,సిబ్బంది మధుసూదన్ రెడ్డి,తదితరులు నూతన ఎంపీడీఓ కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీసీ రిజర్వేషన్ కోసం ఐక్యంగా ఉద్యమించాలి

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్....**



**మద్దూరు/మేజర్ న్యూస్....**

బీసీ రిజర్వేషన్ కోసం బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ జనాభా దామాషా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీలు సానుకూలంగా ఉన్నప్పటికీ రిజర్వేషన్ ఫలాలు ఎందుకు అందడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తు బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీ బిల్లుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల తో పాటు చట్టసభలలో కూడా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు న్యాయస్థానాల ద్వారా బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం తగదన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం పార్టీలకతీతంగా బీసీలు ఐక్య పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

# పోలీసుల సైకిల్ ర్యాలీ.....

**మద్దూరు/మేజర్ న్యూస్....**

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మద్దూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వరకు మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ మహబూబ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈరోజు పోలీస్ సిబ్బందితో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సదాశివరావు, కానిస్టేబుళ్లు నాగరాజు యాదవ్, వెంకటేష్, గణేష్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



# మానసిక ఓత్తిల్లతో ఉద్యోగాలు చేయలేం

## అంగన్వాడీ టీచర్ల ఆవేదన....

## తలకు మించిన బారాలతో అనారోగ్యాలకు గురవుతున్నాం....

## అంగన్వాడీలకు పనికి తగ్గ కనీస వేతనాలు అందించాలి....



**మద్దూర్/మేజర్ న్యూస్.....**

మద్దూరు మండలంలోని గ్రామాలలో పనిచేస్తున్న అంగన్వాడీలకు తలకు మించిన పని భారం మోపడంతో మానసిక ఒత్తిళ్లకు గురై ఉద్యోగం చేయలేకపోతున్నామని అంగన్వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీ టీచర్లు విలేకరులతో మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఉన్నత అధికారులు కల్పించే అదనపు బాధ్యతలతో మానసిక ఒత్తిళ్లకు గురవుతూ అనారోగ్యాల బారిన పడుతూ ఉద్యోగాలు చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్, ఆఫ్ లైన్ పనులు సకాలంలో సెంటర్ ఓపెన్ చేసి డిఎస్ఆర్ చేయడం దానితోపాటు బిఎల్ఓ ల బాధ్యతలు అప్పగించడంతో అటు విద్యార్థులకు న్యాయం చేయలేక అధికారులు అప్పగించిన పనులు చేయలేక మధ్యలో నలిగిపోతున్నామని అన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రీ ప్రైమరీ స్కూల్ పేరిట విద్యార్థులకు విద్యను అందించలేకపోతున్నామన్నారు. పని భారం మోయలేక గతంలో తోగుట మండలంలో ఓ అంగన్వాడి టీచర్ మరణించిందని తమ ఉద్యోగానికి ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు అందించిన మొబైల్ ఫోన్లు ఆన్లైన్కు సపోర్ట్ చేయక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ సొంత ఖర్చులతో స్మార్ట్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసి పనులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకుందామన్న ఉన్నతాధికారుల ఒత్తిడికి లోనవుతున్నామని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని తమకు కనీసం 20 వేల జీతాన్ని అందించి అదనపు భారాలు తగ్గించి అంగన్వాడీ టీచర్లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సోషల్ ఆడిట్ పై వీడియో కాన్ఫరెన్స్...

**పెద్ద శంకరంపేట.. మేజర్ న్యూస్**



ఉపాధి హామీ సామాజిక తనిఖీకి సంబంధించి సోమవారం పెద్ద శంకరంపేటలోని రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎంపీడీవో ఎంపీవో ఈజీఎస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.. ఈ వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్రస్థాయి అధికారులు సోషల్ ఆడిట్ కు సంబంధించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.. గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పనులకు సంబంధించి సంబంధిత రిజిస్టర్ లు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.. సోషల్ ఆడిట్ మండలానికి ఆయా గ్రామాలకు వచ్చినప్పుడు ఈజీఎస్ కు సంబంధించిన అన్ని రికార్డులను వారికి ఇవ్వాలని పనులలో పారదర్శకత పాటించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాకీర్ అలీ ఎం పి ఓ జాకీర్ హుస్సేన్.. ఈజీఎస్ ఏపీవో సంతోష్.. ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు..

## పలు ఆలయాలలో కార్తీకమాస ప్రత్యేక పూజలు..

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

కార్తీకమాసం తొలి సోమవారం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయం.. గొట్టు ముక్కుల లోని ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయం .. పలు ఆలయాలలో సోమవారం భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. ఉదయం నుండి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజ కార్యక్రమాలు భక్తులు నిర్వహించారు.. మహిళలు అధిక సంఖ్యలో ఆయా ఆలయాలలో కార్తీక మాస దీపాలు వెలిగించారు..



## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఏ .ఈ. ఓ. శ్రావ్య



**చేర్యాల మేజర్ న్యూస్ ......**

చేర్యాల మండల పరిధిలోని కడవేరుగు క్లస్టర్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ శ్రావ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. 17% కంటే తక్కువ తేమ శాతం ఉండాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ. శ్రావ్య, ఐ.కే.పి నిర్వాహకులు ,రైతులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి....

### మండల వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండల వ్యాప్తంగా గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో బూరెల రామకృష్ణ సూచించారు. సోమవారం మద్దూరు మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏవో రామకృష్ణ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం అందించే మద్దతు ధరకు రైతులు పండించిన వరి ధాన్యాన్ని విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. దళారులను ఆశ్రయించి రైతులు ఎవరు మోసపోకూడదన్నారు. మండలంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో 8 సెంటర్లు ఐకెపి ఆధ్వర్యంలో మూడు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యం అధికారుల నిబంధనలు పాటిస్తూ ధాన్యాన్ని తేమశాతం 15 కంటే ఎక్కువగా ఉండకుండా చూసుకొని కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చి విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పేటలో బాంబు స్క్వాడ్ తో పోలీసుల తనిఖీలు...

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సోమవారం పెద్ద శంకరంపేట లో పోలీసులు డాగ్ స్క్వాడ్.. బాంబు స్క్వాడ్ సిబ్బందితో పలు దుకాణాలలో తనిఖీలు చేపట్టారు.. పేటలోని బస్టాండ్ ప్రాంతంలో.. రద్దీగా ఉన్న ప్రదేశాలలో.. పలు దుకాణాలలో ఈ తనిఖీలు చేశారు.. ఈ కార్యక్రమంలో పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి ఏఎస్ఐ చంద్రమోహన్.. డాగ్స్ కాడ్ హెడ్ కానిస్టేబుల్ బిక్షపతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

# పేద ప్రజలకు సత్వర న్యాయం అందించాలి

**వృత్తి యందు నిబద్ధత, బాధ్యత క్రమశిక్షణగా విధులు నిర్వహించాలి**
**మండలాల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకం కలెక్టర్**
**మెదక్ నూతన ఎంపీడీవోలుగా బాధ్యతలు చేపట్టిన వారితో జిల్లా కలెక్టర్ చిట్ -చాట్**




**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.**

.పేద ప్రజలకు సత్వర న్యాయం అందించాలని, వృత్తి యందు నిబద్ధత క్రమశిక్షణ, బాధ్యత గా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోలుగా సూచించారు.సోమవారం మెదక్ జిల్లా పరిషత్ కార్యాలయంలో మెదక్ జిల్లాకు నూతన ఎంపీడీవోలుగా ఎంపికైన 07 బాధ్యతలు స్వీకరణ. కార్యక్రమంలో కలెక్టర్ హాజరయ్యారు. వారితో సమావేశమై ముఖ్యమైన సలహాలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల అభివృద్ధిలో ఎంపీడీవోలు పాత్ర కీలకంగా ఉంటుందని, పారదర్శక పాలనే లక్ష్యంగా ముందుకు పోతూ ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వహించాలని, సూచించారు.కొత్తగా కేటాయించబడిన ఎంపీడీవోల పేరుబాధ్యతలు చేపట్టిన వారిలో 1) తూప్రాన్ (.శాలిక తేలు),( 2)నార్సింగి . (ప్రీతి రెడ్డి),(03) వలుస శ్రేయంత్ హవేలీ ఘన్పూర్, (04)బానోత్ ప్రవీణ్ (చిలిపిచేడ్),( 05) వేద ప్రకాశ్ రెడ్డి (అల్లాదుర్గ్) ఈ ఐదు మంది అపాయింట్మెంట్ ఆర్డర్స్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగాఈరోజు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

# పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**తూప్రాన్: మేజర్ న్యూస్**

## పర్యవేక్షణ అధికారి డాక్టర్ జనార్ధన్



మనోరహాబాద్ మండలం రామయపల్లి లో గ్రామంలో 7వ విడత జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల నిర్వహించారు, ఈసందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ రామయ్య పల్లి గ్రామంలో 4 నెలల పైబడిన పశువులన్నీటికీ ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు పశువులకు టీకాలు123 గాలికుంటు వ్యాధి వైరస్ వలన సోకుతుందనీ, ఈవ్యాధి సోకడం వల్ల పశువులలో ఉత్పాదక శక్తి ,పునరుత్పత్తి శక్తి స్థామార్థ్యం తగ్గుతుందని పేర్కొన్నారు.ఈవ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం సంభవిస్తుందని,అందువల్ల నాలుగు నెలల వయసు దాటిన దూడలకు,పెద్ద పశువులకు ఏడాదికి రెండు సార్లు అనగా 6 నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు కచ్చితంగ రైతులు ఇప్పించాలని ఆమె తెలిపారు, పర్యవేక్షణ అధికారి జనార్ధన్, రైతులకు సూచించారు, పర్యవేక్షించి రైతులకు సూచించారు,ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యు అధికారి డాక్టర్ లక్ష్మి, లైవ్ స్టాక్ అస్సిస్టంట్ రాజిరెడ్డి సిబ్బంది చిరంజీవి గోపాలమిత్ర రామస్వామి పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ప్రాణత్యాగం మరువలేనిది



**- మెదక్ ఏఎస్పి మహేందర్**

**రేగోడు మేజర్ న్యూస్:**

అమరవీరుల ప్రాణత్యాగం మరువలేనిది అని మెదక్ ఏఎస్పి మహేందర్ అన్నారు. సోమవారం రేగోడు పోలీస్ స్టేషన్ లో అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఏఎస్పి, మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్, సీఐ రేణుక రెడ్డి, సిబ్బందితో కలిసి మండలంలోని పోచారం గ్రామానికి చెందిన ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ విధి నిర్వహణలో రాములు నక్సల్స్ కాల్పుల్లో అమరుడైన అతని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అమరుడైన రాములు సతీమణి సుందరమ్మకు శాలువతో సన్మానించి చీరను బహుకరించారు.అమరుల త్యాగ ఫలాలు మరువలేని వని గుర్తు చేశారు.పోలీసు అమరుల కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఏఎస్పి భరోసా ఇచ్చారు. అనంతరం మండలంలోని సిందోల్ గ్రామంలో ఏఎస్పి 8 సిసి కెమెరాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పోచయ్య, ఏఎస్ఐలు శంకర్, పెంటయ్య అల్లాదుర్గం సీఐ సర్కిల్లోని ఎస్సైలు, మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా, మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్, ఏఎంసి డైరెక్టర్ శ్రీధర్ గుప్తా,సీనియర్ నాయకులు కుమ్మరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టి శాలిక

**తూప్రాన్ మేజర్ న్యూస్**



తూప్రాన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శాలిక సోమవారం బాధ్యత సేకరించారు, ఇప్పటివరకు ఎంపీడీవో గా పని చేసిన సతీష్ నుంచి గ్రూప్ 1 నియామకము ద్వారా ఎంపీడీవో గా నూతనంగా తూప్రాన్ మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు, ముందుగా ఇన్చార్జిగా పనిచేసిన సతీష్ పూలమొక్కను అందజేశారు అనంతరంఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా తూప్రాన్ మండలానికి రావడం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు అభివృద్ధి దిశగా ప్రభుత్వ పథకాల అమలుకు గ్రామీణ అంత ప్రజలకు అభివృద్ధి పదములో తీసుకువెళ్తానని ఆమె పేర్కొన్నారు, కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వెంకటాయపల్లి లో 12 సీసీ కెమెరాలను ప్రారంభించిన తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ సిఐ రంగకృష్ణ



**తూప్రాన్:మేజర్ న్యూస్**

తూప్రాన్ మండలం వెంకటాయపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం తూప్రాన్ మండలం వెంకటాయపల్లి గ్రామంలో సూది వెంకట్ రెడ్డి బహుకరించిన 12 సీసీ కెమెరాలను తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ దొంగతనం, దోపిడి విధ్వంసం వంటి నేరాలను నిరోధించడానికి సీసీ కెమెరాలు సహాయపడతాయన్నారు. అంతేగాకుండా భద్రతను మెరుగుపరుస్తాయన్నారు. సీసీ కెమెరాలు వైర్డు లేదా వైర్‌లెస్ పద్ధతులలో పనిచేస్తాయని, వీటిని మానిటర్లలో ప్రత్యక్షంగా చూడవచ్చు లేదా మొబైల్ యాప్ ద్వారా పర్యవేక్షించవచ్చు అన్నారు. సీసీ కెమెరాలు నేర నివారణ తోపాటు సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో నేరాలు తగ్గుతాయన్నారు. ఇల్లు, దుకాణాలు, కార్యాలయాలు మరియు ఇతర ప్రదేశాలకు భద్రత కల్పిస్తాయన్నారు. కార్యకలాపాలను పర్యవేక్షించడానికి, ఉద్యోగుల పనితీరును గమనించడానికి ఉపయోగిస్తారన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు, నేరస్థులను గుర్తించడానికి లేదా సంఘటనను ధృవీకరించడానికి సాక్ష్యంగా పనిచేస్తాయన్నారు. వెంకటాయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాల ను హైదరాబాద్ డైరీ ఫాం కు చెందిన సూది వెంకట్ రెడ్డి డొనేట్ చేయగా ఆయనను ఈ సందర్భంగా ఆయన ఉదారతను అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ, ఎస్ ఐ శివానందం, తాజా మాజీ సర్పంచ్, బి.అర్.ఎస్ సీనియర్ నాయకులు లంబ రమేష్ యాదవ్, గౌడ శ్రీను, చాకలి రాజు, పుట్ట సత్యనారాయణ, నర్సింలు, సి. హెచ్. వెంకటేష్ గౌడ్, పెద్ద కూర్మ స్వామి, కొంతము గణేష్, దేవత ల్యాగయ్య గుప్త, నాయకులు మహదేవ్ యూత్ సభ్యులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# లేచిన వెంటనే తలనొప్పి వస్తోందా

తలనొప్పి అనేది ఒక సాధారణ సమస్య. కొందరికి ఉదయం లేవగానే ఈ సమస్య మొదలవుతుంది. దీనిని ఎదుర్కోవటానికి, ప్రజలు తరచుగా మందులు తీసుకుంటారు. అయితే ఈ సమస్య ఎందుకు వస్తుందో తెలుసా? మీరు ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన వెంటనే తలనొప్పి సమస్యతో పోరాడుతుంటే, మీరు కొన్ని విషయాలు తెలుసుకోవాలి. నిద్రలేవగానే తలనొప్పి ఎందుకు వస్తుందో ముందుగా తెలుసుకుందాం. నిద్ర, తలనొప్పి మధ్య సమతుల్యతను కాపాడుకోవడం చాలా ముఖ్యం. నిద్రలేమి తలనొప్పికి కారణమైనట్లే, ఎక్కువ నిద్రపోవడం కూడా తలనొప్పికి కారణమవుతుంది. తలనొప్పి, నిద్ర సమస్యలు ముడిపడి ఉన్నాయి. నిద్ర లేకపోవడం వల్ల కూడా మీకు తీవ్రమైన తలనొప్పి రావచ్చు. ఒత్తిడి కూడా తలనొప్పికి కారణమవుతుంది. ఇది నిద్రను కష్టతరం చేస్తుంది. ఇది మరింత తలనొప్పికి దారితీస్తుందని వైద్యులు చెబుతున్నారు. శరీరానికి అవసరమైన నిద్ర లేకపోవడం మెదడు కణాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. క్రమంగా జ్ఞాపకశక్తి బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఆలోచించే, అర్థం చేసుకునే సామర్థ్యం కూడా క్షీణించడం ప్రారంభమవుతుంది. మానసిక ఆరోగ్యం కూడా క్షీణిస్తుంది. దేశంలో వివిధ రకాల మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయి. మద్యం ప్రియులు తమకు నచ్చిన బ్రాండ్ తీసుకుని సేవిస్తుంటారు. అయితే కొంతమంది ప్రత్యేకంగా మద్యం తాగడానికి గోవాకు వెళ్తుంటారు. నిజానికి ఇతర రాష్ట్రాలతో పోలిస్తే గోవాలో మద్యం ధర చాలా తక్కువ. రోజంతా తగినంత నీరు తాగడానికి ప్రయత్నించండి. దీనితో పాటు, ఉదయాన్నే ఒక పెద్ద గ్లాసు నీరు తాగాలి. మంచి ఆహారం కూడా తలనొప్పిని దూరం చేస్తుంది. అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ మీకు ఉపశమనం కలగకపోతే, ముఖ్యంగా జీవనశైలిలో మార్పులు చేసిన తర్వాత అప్పుడు వైద్యుడిని సంప్రదించండి.



# పారదర్శకంగా మద్యం దుకాణాలకు లక్కీడ్రా నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి..)



రీ%-%నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగిన వారిని మాత్రమే లోపలికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్సైజ్అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, సూపరింటెండెంట్ నవీన్ చంద్ర , ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అందేలా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకొని రైతులను ఆదుకోవాలని వారన్నారు దళారుల ప్రమేయంతో రైతులను తేమపేరుతో మోసం చేయకుండా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన 8110 రూపాయలు అందేలా సహకరించాలని ఎంపీ రఘునందన్ రావు అధికారులకు సూచించారు అన్నం పెట్టి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత వారు గెలిపించిన ప్రజాప్రతి నిధులఅందరిపై ఉందన్నారు నరేంద్ర మోడీ ప్రధాని కాకముందు పత్తి ధర 4వేల రూపాయలు దాటలేదని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పత్తి ధర రెండింతలు పెరిగిందని ఇలాంటి రైతు సంక్షేమానికి కృషిచేసి రైతుల అభివృద్ధి చేయడమే ప్రధాని మోడీ లక్ష్యం అని ఆయన అన్నారు తేమ శాతము ఎక్కువ తక్కువ అంటూ రైతులను మోసం చేస్తే అధికారులపై చర్యలు తప్పవని ఆయన అన్నారు రైతులు సంతోషంగా ఉంటే అందరము మూడు పూటలు అన్నం తింటామని అలాంటి వారిని మోసం చేస్తే అధికారపై చర్యలు తప్పవని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కమిటీ అధికారి నాగరాజు తాసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి ఎంపీడీవో వెంకటేశ్వర్లు సిసిఐ సిబ్బంది మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్ట పరచరాములు డైరెక్టర్లు సురేంద్రరావు తిరుపతి మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నల్గొండశ్రీనివాస్నరసింహులు యాదవ ప్రజాప్రతినిధులు బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగారావు బిజెపి మండల అధ్యక్షుడు సత్యం రామస్వామి కాట రమేష్ లింగం గౌడ్ వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు అమాలి కూలీలు తదితరులు పాల్గొన్నారు

# 29న కాజీపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**జిన్నారం మేజర్ న్యూస్:**



గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి గ్రామంలో ఈ నెల 29వ తేదీన ఉదయం 10 గంటలకు ఆర్వీఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ పేర్కొన్నారు. శిబిరంలో నిపుణులైన వైద్యుల ఆధ్వర్యంలో జనరల్ మెడిసన్ కంటి సంరక్షణ ఆర్థోపెడిక్ చర్మ సంరక్షణ ,కంటి సంరక్షణ ,దంత సంరక్షణ మరిన్ని వైద్య సేవలను అందిస్తారని తెలిపారు. పరీక్షల అనంతరం రోగులకు ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తారని పేర్కొన్నారు. ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులను ఆయన విజ్ఞప్తి చేశారు.

# బొల్లారంలో భక్తిశ్రద్ధలతో చట్ పూజలు

## పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ ,ఎమ్మెల్సీ
## బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఎస్పీ పరితోష్ పంకజ్






**జిన్నారం మేజర్ న్యూస్:** బొల్లారం పారిశ్రామిక వాడలో ఉత్తర భారతీయ మహిళలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో చట్ పూజలను నిర్వహించారు. సూర్య భగవాన్ ఆలయం తో పాటు బతుకమ్మ ఘాటు వద్ద జరిగిన చట్ పూజా కార్యక్రమాలకు పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి తో పాటు మెదక్ ఎంపీ రఘునందన్ రావు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సూర్య భగవాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒడిశా, బీహార్ రాష్ట్రాల మహిళలతో కలిసి పూజల సందర్భంగా గుండంలో పండ్లు, చెరుకు గడలు, కూరగాయలు విడిచి పూజలు చేశారు. పూజల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా భారీకేట్లను పోలీస్ యంత్రాంగం ఏర్పాటు చేసిన ప్రత్యేక బందోబస్తు ను ఎస్పీ పరితోష్ పంకజ్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పారిశ్రామికవాడలో విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. పూజలకు సంబంధించి అన్ని విధాల అండగా ఉన్నామన్నారు. ప్రజలకు చట్ పూజా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు హనుమంత్ రెడ్డి, గోపాలమ్మ, శ్రీకాంత్ యాదవ్ , సతీష్ , సాయి కిరణ్ రెడ్డి, బాలమణి రత్నం, బిజెపి నాయకులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, వరప్రసాద్ రెడ్డి , కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు పి. జైపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు దీన నాథ్, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు, దుర్గావతి దేవి, మహిళా భక్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## వట్టిపల్లి మండల నూతన ఎంపీడీవో గా, బాధ్యతలు స్వీకరించిన, ఎం సాయి తరుణ్.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండల నూతన మండల అభివృద్ధి అధికారిగా సోమవారం నాడు మాడుగుల సాయి తరుణ్ బాధ్యతలు స్వీకరించినట్లు ఎంపీ ఓ ఖాజనసిరోద్దీన్ తెలియజేశారు. ఇటీవల గ్రూపు వన్ పరీక్షలలో విజయం సాధించి ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియమ పత్రము అందుకున్న సాయి తరుణ్ వట్టిపల్లి మండలంలో ,ప్రథమంగా ఉద్యోగంలో చేరడం నా అదృష్టం అన్నారు. అనుభవజ్ఞులైన సిబ్బందితో కలిసి మండల అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు. ఇప్పటివరకు ఇన్ చార్జిగా పనిచేసిన అంజయ్య కోహీర్ మండలం యధా స్ధానానికి వెళ్ళినారు. అంజయ్య మాట్లాడుతూ !వట్పల్లి మండలతోటి ఉద్యోగస్తులు, నాయకులు మండల అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## న్యాల్కల్ ఎంపీడీవో గా షా గుప్తా ఇఫత్

**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్:**



న్యాల్కల్ ఎంపీడీవో గా షా గుప్తా ఇఫత్ సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు న్యాల్కల్ ఎంపీడీవో గా పనిచేసిన గూడెం శ్రీనివాస్ మొగుడంపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో షా గుప్తా ఇఫత్ వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు నిర్వహించిన నూతన ఎంపీడీవో షా గుప్తా ఇఫత్ కు కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## వైద్యంకు మూలం ఆయుర్వేదం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఆరోగ్య సమస్యల పరిష్కారానికి భారతీయ ఆయుర్వేదం సంపూర్ణ పరిష్కారాలు సూచిస్తుందని, వైద్యంకు మూలం ఆయుర్వేదమని సీనియర్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య సూచించారు. శనివారం ధన్వంతరి జయంతి ఉత్సవాల్లో భాగంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ, ఎంప్లాయ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెన్నార్ ఆసుపత్రి సహకారంతో సంగారెడ్డి విద్యానగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆయుర్వేద బ్రహ్మ ధన్వంతరి వారసత్వం కలిగిన నాయి బ్రాహ్మణుల సేవలు నేటి సమాజంలో ప్రశంసనీయమని కొనియాడారు. బ్రిటిష్ వారి పాలనలో భారతీయ ఆయుర్వేదం నిర్లక్ష్యం చేయబడిందన్నారు. నేటి స్వతంత్ర భారతంలో ఆయుర్వేదం యొక్క విశిష్టత పెరిగి విరివిగా ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. అనారోగ్య సమస్యలతో ఇతర దేశాల నుండి మన దేశంలోని ఆయుర్వేద ప్రకృతి వైద్యశాలలకు వస్తున్న ప్రజలే ఇందుకు నిదర్శనమని సూచించారు. ఎంఎన్ఆర్ ఆసుపత్రి సిబ్బంది వైద్య సేవలను అభినందించారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి న్యాయసేవలను అందించడం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకుని, అవసరమైన సందర్భాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందడం ద్వారా న్యాయ పరిరక్షణ పొందవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు.